నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
బుధవారం 17 మే 2023



ఎండలకు జాగ్రత్తలు పాటించండి : ఎస్పీ

నవతెలంగాణ- మహబూబ్ నగర్

పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ సిబ్బంది ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ కే.నరసింహ అన్నారు. మంగళవారం పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్ పి. కె నరసింహ, ట్రాఫిక్ సిబ్బందికి మజ్జిగ పాకెట్స్ పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర డిజీపి శ్రీ అంజనీకుమార్ ఆదేశాలమేరకు మహబూబ్ నగర్ టౌన్ ఆర్ అండ్‌బీ చౌరస్తా నందు పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ సిబ్బందికి మజ్జిగ పాకెట్స్ పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ప్రజలు కూడా ఈ ఎండ కాలంలో పనులకు వెళ్లేవారు మధ్యాహ్నం కల్లా పూర్తి చేసుకుని ఇండ్లలోకి చేరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, ట్రాఫిక్ సీఐ అశోక్, రెడ్ క్రాస్ సొసైటీ నటరాజ్, పూర్ణచందర్, ట్రాఫిక్ , సిబ్బంది పాల్గొన్నారు.

డెంగ్యూ పై అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య ఆరోగ్యసిబ్బంది,ఆశా కార్యకర్తలచే డెంగ్యూ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా భాగస్వామ్య పద్ధతులను ఉపయోగించడం ద్వారా డెంగ్యూ వ్యాధిని నిర్మూలించవచ్చునని ఈ తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్లు చంద్రశేఖర్ ఆరిఫ్,సిహెచ్ఓ రాములు,పీహెచ్ఎన్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మేదెలా ...కోనేదెవరు

- పట్టా లేక పోడు సాగుదారులకు కోటి కష్టాలు
- పండిన పంటను కొనుగోలు కష్టమే
- బ్లాక్ లో ధాన్యాన్ని అమ్ముకుంటున్న గిరిజనులు
- నిలువునా నష్టపోతున్న పోడు రైతులు
- అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలివ్వాలి
- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్

అమ్మ పోతే అడివి కొనబోతే కొరివి అన్నట్లుగా ఉంది సాగు చేసుకుంటున్న గిరిజన రైతుల పరిస్థితి. అటవీ ప్రాంతంలో ఉండే గిరిజనుడు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలివ్వాలని గత 15 సంవత్సరాలుగా అనేక పోరాటాలు నిర్వహిస్తున్నారు.పట్టాలు లేకపోవడం వల్ల పండించిన వరిధాన్యమే కాక మిగతా ఏ పంటలనూ మార్కెట్లో అమ్మలేకపోతున్నారు. ధాన్యం అమ్ముకోవాలంటే పట్టా పాస్ పుస్తకం ఉండాలి. బ్యాంకు ఖాతా తప్పనిసరి అని నిబంధన పెట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అటవీ హక్కుల చట్టం ప్రకారం వీరికి పట్టాలు కల్పించి ప్రభుత్వం నుంచి వచ్చే సహకారం ఇవ్వాలని పలు పార్టీలో ప్రజాసంఘాలు కోరారు.



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వరి,మొక్కజొన్న, వేరుశనగ, పత్తి,దిగుబడులను మార్కెట్లో అమ్ముకోవాలంటే రైతు పాస్‌పుస్తకం ఉండాలి. రైతు పాస్‌పుస్తకం లేకుండా అధికారులు పోడు రైతులను గుర్తించడం లేదు. సాగు చేసిన ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకెళ్లిన అధికారులు నిరాకరిస్తున్నారు. అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్ ,పదర, లింగాల, కొల్లాపూర్, పెద్ద కొత్తపల్లి, బిజినపల్లి మండల పరిధిలో ఈ పరిస్థితి నెలకొన్నది. 9 మండలాల పరిధిలో అధికారిక లెక్కల ప్రకారం 25వేల పోడు భూములు ఉన్నాయి. పై భూముల పట్టా కోసం పోడు రైతులు 12500 వేల మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో ఇప్పటివరకు 360 మందికి పట్టాలు తయారు చేశామని అధికారులు చెబుతున్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో 25వేల ఎకరాలు పోడు భూములు ఉన్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో పాటు ఇతర సామాజిక వర్గానికి చెందిన వారు పోటు భూములను సాగు చేసుకుంటున్నారు. ప్రభుత్వం గిరిజనేతరులకు పోడు భూములు ఇవ్వడానికి ససేమీరా నిరాకరిస్తున్నారు. 100 సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములను నమ్ముకుని జీవిస్తున్న చెంచులు గిరిజనులు ఇతరులకు పట్టాలు ఇవ్వకుండా తీరని నష్టం కలిగిస్తున్నారు.అటవీ హక్కుల చట్టం ప్రకారం పోలు భూములు సాగు చేసుకుంటున్న ప్రతి గిరిజనుడికి పట్టాలివ్వాలని చట్టం చెబుతుంది.

దిగుబడిని కొనేది ఎవరు

పోడు భూముల్లో పత్తి, వరి, వేరుశనగ, కందుల వంటి పంటలను సాగు చేస్తున్నారు. పంట చేతికి రాగానే మార్కెట్ కు తీసుకెళ్తే అధికారులు కొనుగోలు చేయాల్సి ఉంది.అయితే పోడు భూముల సాగు చేసుకుంటున్న రైతుల దగ్గర ఎటువంటి పట్టా రైతు పాసు పుస్తకాలుండవు. పట్టా పాస్‌పుస్తకాలుంటేనే వరి మక్కా ,పత్తి కందుల వంటివి కొనుగోలు చేస్తారు. కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు సైతం వారి ఖాతాలోనే పడతాయి. వీరికి భూములు పట్టా లేకపోవడం బ్యాంకులో ఖాతాలు లేకపోవడం వల్ల వీరు కొనుగోళ్లకు అమ్మడానికి వీలు లేకుండా పోతున్నారు. ముఖ్యంగా ఎరువులు క్రిమిసంహారిక మందులపై సబ్సిడీలు రావడం లేదు. పంట రుణాలు సైతం బ్యాంకు అధికారులు ఇవ్వడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పోడు భూమి సాగుదారులందరికీ పట్టాలివ్వాలని కోరుతున్నారు.

నిలువునా దోస్తున్న దళారులు

ఆరుగాలం కష్టపడి పండించిన పంట దళారుల చేతిలో పెట్టాల్సి వస్తుంది. పట్టాలు లేకపోవడం వల్ల మార్కెట్లో కొనుగోలు చేయడం లేదు. దీంతో చేసేది లేక పోడు రైతులు తమ సాగు బడిని బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారు. అమాయక రైతుల దగ్గర దళారి వ్యాపారులు ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. పత్తి కందులు వరి వేరుశనగ రైతులను దళారీ వ్యాపారులు నిలువునా ఉచుతున్నారు.

పట్టాలు లేకపోవడం వల్ల ధాన్యం కొనుగోలు చేయడం లేదు

100 ఏండ్ల నుంచి మేము పోడు భూములను సాగు చేసుకుంటున్నాము. మాకు ఉండే రెండు ఎకరాలను పట్టా ఇవ్వాలని 30 ఏళ్లగా అడుగుతున్నాం. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. పట్టా లేకపోవడం వల్ల మా ధాన్యాన్ని మార్కెట్లో కొనుగోలు చేయడం లేదు చేయడం లేదు. మాకు పట్టాలిచ్చి ఆదుకోవాలి సారు.

మూడవత్ చంద్రమౌళి, లక్ష్మాపూర్

ప్రభుత్వం నుండి ఏ సహాయం రావడం లేదు

మాకు రైతుబంధు బీమా వంటి సౌకర్యాలు రావడం లేదు. బ్యాంకులు రుణమైన ఇవ్వకపోతే మేము సాగు ఎలా చేసుకోవాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టానికి పరిహారమైన రావడం లేదు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలనీ కోరుతున్నాం

బనావత్ బీచ్య ,ఉమరాబాద్

అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలి ఇవ్వాలి



అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రభుత్వ నిబంధనల మేరకు పోడు భూములు సాగు చేసుకుంటున్నా గిరిజనులకు గిరిజనేతరులకు పట్టాలివ్వాలని కోరుతున్నాం. పోడు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు లేకపోవడం వల్ల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారు. వచ్చిన దిగుబడిని అమ్ముకో లేకపోతున్నారు. బ్లాక్ మార్క్ లో అమ్మబోతే నిలువునా ఉంచుతున్నారు.

ధర్మానాయక్ ,
గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ

సిఎంఆర్‌ను ఈ నెలాఖరు నాటికి పూర్తి చెయ్యాలి

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్ కుమార్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



రైస్ మిల్లర్లు పెండింగ్లో ఉన్న కష్టం మిల్లింగ్ రైస్ ను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర కమిషనర్ అనిల్ కుమార్. మంగళవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం లోని సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో కష్టం మిల్లింగ్ రైస్, (సీఎంఆర్)పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మిల్లర్లు వారికి కేటాయించిన సీఎంఆర్ ను పెండింగ్ లో ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమర్పించాలని కోరారు .జిల్లాలో పెండింగ్ లో ఉన్న సీఎంఆర్ రైసును ఈ నెల 31 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మిల్లుల వారిగా పెండింగ్ లో ఉన్న సీఎంఆర్ పై సమీక్షించారు.కేవలం 14 రోజుల సమయం మాత్రమే ఉన్నందున త్వరితగతిన సీఎంఆర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావుతో కోరారు. ఎన్ఫోర్స్ మెంట్ సిబ్బంది వారి పరిధిలోని రైస్ మిల్లులను ఎప్పటికప్పుడు సందర్శించి సీఎంఆర్ డెలివరీ ఎప్పటికప్పుడు అయ్యేలా చూడాలని ,ఎవరైనా మిల్లర్లు తక్కువగా ఇచ్చినట్లయితే ఆ జాబితాను ఆధారంగా చేసుకుని వారు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామరావుతోపాటు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ప్రవీణ్ ,పౌర సరఫరాల జిల్లా అధికారి బాలరాజు, ఎన్ఫోర్స్మెంట్ డీటీలు, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య, విజయకుమార్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

దోమ కాటు నుండి రక్షించుకుందాం

నవతెలంగాణ-జడ్చర్ల

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని దోమ కాటు నుండి తమను తాము రక్షించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ పిలుపునిచ్చారు.మంగళవారం జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మున్సిపాల్ పట్టణంలో , మండలంలోని పలు గ్రామలల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో చైర్ పర్సన్, కమిషనర్ మహమూద్ షేక్ , జడ్చర్ల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వార్డులోకి ర్యాలీగా వెళ్లి వార్డులో ప్రజలకు దోమ కాటును అరికడదామని తెలిపారు.ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కుమ్మరి రాజు, ఆలూరి శశికిరణ్ , వైద్యాధికారులు , డా,సమత, డాక్టర్ శశికాంత్ ఎంబీబీఎస్ , పార్వతమ్మ ,ఆర్పీలు, ఆశ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాక్స్ ఫ్లడ్ లైట్ క్రికెట్ టోర్నీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రం తిరుమలహిల్స్ లో మొట్టమొదటిసారిగా ఫ్లడ్ లైట్ల వెలుతురులో ఆదివారం, సోమవారం రాత్రి వరకు బాక్స్ క్రికెట్ టోర్నీ నిర్వహించారు. టోర్నీలో 22 జట్లు పాల్గొన్నాయి. 8 మంది క్రీడాకారులు 8 ఓవర్ల ప్రకారం మ్యాచ్ లు నిర్వహించారు. టోర్నీని మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహెమాన్ ప్రారంభించారు. బాక్స్ క్రికెట్ మ్యాచ్ లు రసవత్తరంగా సాగాయి. సోమవారం రాత్రి జునైద్ తాహెర్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. తాహెర్ జట్టు 8 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 54 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన జునైద్ లెవన్ జట్టు 7 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి 55 పరుగులు చేసి విజేతగా నిలిచారు. ముగింపు కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్ పాల్గొని మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని కోరారు. రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ జిల్లాలో క్రీడాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయస్థాయిలో రాణించాలని కోరారు. అనంతరం విన్నర్ జట్టుకు ట్రోఫీ రూ.5వేలు, రన్నరప్ జట్టుకు ట్రోఫీ రూ.3వేల నగదు అందజేశారు. మ్యాన్‌అఫ్ ది సిరీస్ గా నిలిచిన మహ్మద్ అమెర్ కు బ్యాట్ అందజేశారు. మ్యాన్ ఆఫ్ మ్యాచ్ గా తరుణ్ నిలిచాడు. కార్యక్రమంలో టోర్నీ ఆర్గనైజర్. వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ సభ్యులు మహ్మద్ అల్తాఫ్ హుస్సేన్, రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంఘం ఉపాధ్యక్షులు సయ్యద్ నుస్రత్‌అలీ, సయ్యద్ వాజిద్ అలీ, మాజిద్ బేగ్, జాహెద్ ఖాన్, యూనుస్ ఖాన్, గణేష్, ముబిన్, అర్షద్, నవాజ్, సోను తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్లో ఘనంగా బొడ్రాయి పండుగ

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో గత 70 సంవత్సరాల కిందట నిర్వహించిన బొడ్రాయి పండుగను గ్రామస్తుల సహకారంతో మంగళ,బుధ, గురువారాలలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. యజ్ఞంలో గ్రామ సర్పంచ్ విజయ లక్ష్మి తిరుపతి .భాస్కర్ సతీమణి తోపాటు పలువురు యజ్ఞం నిర్వహించారు. మంగళ వారం సాయంత్రం బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమం పూర్తయినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి యాదగిరి గౌడ్, పి శ్రీనివాసరావు ,గణేష్ గౌడ్,మాజీ సర్పంచ్ ఆచారి,గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉర్సు షరీఫ్ -82 పోస్టరావిష్కరణ

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని కుత్నేపల్లి గ్రామ పంచాయతీలో (బోడగుట్ట) శ్యాముహమ్మద్ అబ్దుల్ వాహబ్ రహమతుల్లాలై మూతపల్లి దర్గా ఊర్సు మహోత్సవాలు 22నుంచి24 వరకూ నిర్వహించనున్నట్టు బిఆర్ఎస్ యువనేత జడ్చర్ల కాంసెన్సీ యువ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి తెలిపారు. అభిమన్యు రెడ్డి ఉర్సు షరీఫ్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్ర మంలో దర్గా మత పెద్దలు మరియు ఆవులమంద వెంకటేష్, వార్డ్ మెంబర్ మూంచాల నరసింహ, గ్రామ అధ్యక్షులు ఆవులమంద యాదయ్య రమేష్, రమేష్, పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీఎం కప్ టోర్నమెంట్



బాలానగర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు. ఆదేశాల మేరకు మంగళవారం ప్రతి మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడాకారులు నిర్వహిస్తున్న ఆదేశాల మేరకు రెండవ రోజు క్రీడా కారులను మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు. కరచాలం చేశారు. క్రీడాకారులు ఉల్లాసంగా ఉత్సాహంగా వాలీబాల్ .కబడ్డీ పలు క్రీడలు నిర్వహిస్తున్న సందర్భంగా క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని గంగాధర్ పల్లి .బాలానగర్ పలు ప్రాంతాలలో జరుగుతున్న క్రీడలను పర్యవేక్షిస్తున్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో మంగళవారం రోజున ఉదయం సీఎం కప్ టోర్నమెంట్ ను ఎంపీడీఓ, ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ ల సంగం మండలాధ్యక్షులు బాచ్చిరెడ్డి, పార్టీ యూత్ వింగ్ మండలాధ్యక్షులు బంగారి వెంకటేష్ ,ఈటి వడ్డేన్న, దొండ్ల పల్లి సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్, నాయకులు వెంకట్రాజు, యూత్ వింగ్ నాయకులు కళ్యాణ్, సాయి తేజ,కుమార్ మహేష్ రామకృష్ణ పాల్గొన్నారు

బాలానగర్ : రాజాపూర్ మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడాకారులను మంగళవారం మండల అధ్యక్షురాలు సుశీల క్రీడాకారుల పరిచయం చేసుకుంటున్నారు. క్రీడాకారులు నిరుత్సాహపడకుండా గెలుపు ఓటమి అనకుండా గెలిచి సీఎం కప్పును కైవసం చేసుకోవాలని క్రీడాకారులను కోరారు. ఆమె వెంట ఎంపీడీవో లక్ష్మీదేవి. రమేష్ నాయక్.పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో మంగళవారం రోజున ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ గార్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంబించారు. కార్యక్రమంలో యువనేత చించొడ్ అభిమన్యు రెడ్డి, ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, రైతు బంధు మండలాధ్యక్షులు హన్మగళ్ళ నర్సిములు,ఎంపీడీఓ, అభిమన్యు యువసేన మండలాధ్యక్షులు రామకృష్ణ గౌడ్,యూత్ వింగ్ మండలాధ్యక్షులు బంగారి వెంకటేష్, వడ్డేన్న,సర్పంచ్ లు సేవ్య నాయక్,రవి నాయక్, సర్పంచ్ చాంది నరసింహ, తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న వేసవి తైక్వాండో శిక్షణా శిబిరం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేందర్ బాబు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో వేసవి తైక్వాండో శిక్షణా శిబిరం కొనసాగుతుంది. ఈ సందర్భంగా సురేందర్ బాబు మాట్లాడుతూ వ్యక్తిగత క్రీడాంశాల్లో తైక్వాండో కు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఈనెల 1వ తేదీ నుంచి తైక్వాండో వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్ల నుంచి జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవి శిక్షణా శిబిరంలో ప్రతిభ కనబరిచేవారిని జిల్లాస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికచేస్తామని తెలిపారు. వేసవి శిక్షణా శిబిరాల వరకు పరిమితం కాకుండా విద్యార్థులు రెగ్యూలర్ గా తైక్వాండో ప్రాక్టీస్ చేయాలని కోరారు. ఆసక్తిగల విద్యార్థులు, యువత వేసవి తైక్వాండో శిక్షణా శిబిరంలో పాల్గొనవచ్చని కోరారు. మిగతా వివరాల కోసం 9966480704 సంప్రదించాలని ఆయన కోరారు.

పేదలకు అందని ద్రాక్షగా మారిన విద్య..

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు అందని ద్రాక్షగా విద్య మారిందని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ని కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కలెక్టర్ కలిసిన వారిలో యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ రెడ్డి. ఉపాధ్యక్షుడు గడ్డం నాగరాజు. యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు నవీన్ రెడ్డి కార్యకర్తలు ఉదయ్ రాథోడ్. వేణు .నరేష్ చారి. చెన్నయ్య. ప్రసాద్ రాము. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ



మహమ్మదాబాద్ : చేపలు పట్ట డానికి వెళ్లిన మత్స్యకారులు, మైనార్టీలకు మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో పంచాయతీ పోలీస్ స్టేషన్ వరకు చేరుకుంది.స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం మండల పరిధిలోని షేక్ పల్లిలో చెరువులో చేపలు పట్టే హక్కు తమకే ఉందని మత్స్యకారులు మంగళవారం చేపలు పట్టడానికి వెళ్లగా చెరువు ఉందన్నారు. చేపలు పట్టనీయమని ఇరువర్గాల మధ్య తీవ్రదర్శన పడడంతో ముస్లింలు కొందరు కర్రలతో మత్స్యకారులపై మహిళలను యువకులపై దాడులు చేయగా తనకు గాయాలు అయ్యాయి. దీంతో మత్యకారులు అంతా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మత్స్యకారులంతా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగారు. దీంతో సిఐ రాజేశ్వర్ పోలీస్ సిబ్బందితో కలిసి సందయించారు.

అనాథశరణాలయంలో సేవా కార్యక్రమం



మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రానికి చెందిన బి.సన్నిరాజ్, సీ.బి.శ్రీపూజితలు తమ పెళ్లి రోజును పురస్కరించుకొని మంగళవారం అనాథ శరణాలయంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. దాదాపు రూ.5వేల విలువగల బియ్యం, నిత్యావసరాలు వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా సన్నీ రాజ్, శ్రీపూజిత మాట్లాడుతూ తమ పెళ్లి రోజును పురస్కరించుకొని అనాథ శరణాలయంలో సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఏడాది జన్మదినాలు, పెళ్లి రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి సీజే బెనహర్, చిన్నమ్మ, మెస్సీ తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో మంగళవారం ఉదయం టిప్పర్ డ్రైవర్ నిద్ర మత్తులో కరెంట్ పోలును ఢీకొట్టగా పక్కనే ఉన్న వ్యవసాయ ట్రాన్స్‌ఫారం పూర్తిగా దగ్ధమైంది. టిప్పర్ బోల్తాపడటంతో పెను ప్రమాదం తప్పింది. ఉడిత్యాల గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ గ్రామస్తులు తెలిపారు. రైతులు నీటితో మంటలను ఆరిపారుడ్రైవర్ అజాగ్రత్తతో వాహనం నడపడంతో కరెంటు పోల్ ని ఢీ కొట్టి పార్టీ పడింది. అదే సమయంలో వ్యవసాయ పొలాలకు చెందిన పక్కనే ఉన్న 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా దగ్ధమైంది బాటసారులు ఒక్కసారి ఊపిరి పీల్చుకున్నారు.

శుద్ధీకరించిన ఓటరు జాబితానే లక్ష్యం : కలెక్టర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



శుద్ధీకరించిన ఓటరు జాబితానే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు.మంగళవారం ఆయన తన చాంబర్లో ఓటరు జాబితా,ఎన్నికల అంశాలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ అనంతరం రాజకీయ పార్టీలకు అందజేసిన తుది ఓటరు జాబితా ఆధారంగా ఎక్కడైనా పొరపాటుగా ఓటరు జాబితాలో పేర్లు తీసివేయ బడిన, లేదా ఇంకా ఎవరినైనా జాబితాలో చేర్చాల్సి వస్తే చేర్చడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఒక ఇంట్లో 6 మందికి మించి ఓటర్లు ఉన్నట్లయితే మరోసారి వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను సజావుగా నిర్వ హించేందుకు గాను సహకారం అందించేందుకు రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. అదేవిధంగా కొంతమంది ఓటర్ల పుట్టిన తేదీలు పొరపాటుగా ఒకటి, ఒకటి 1990గా నమోదై ఉన్నచోట అలాంటి వారి ఒరిజినల్ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు తీసుకొని పరిశీలించి తర్వాత సవరించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 1 నుండి ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ఉంటుందని, ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీలను ఆహ్వానించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఓటరు జాబితా, ఎన్నికల అంశాలకు సంబంధించి రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజెంట్లను జాబితాను ఇచ్చినట్లయితే రాజకీయ పార్టీలకు, ఇటు జిల్లా యంత్రాంగానికి కూడా సులువుగా ఉంటుందని అన్నారు.అయితే బూతు స్థాయి ఏజెంట్లు అదే పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరై ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఓటరు జాబితాలో భర్తఓటు ఒక చోట, భార్య ఓటు మరోచోట ఉన్నవి, అలాగే ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు హక్కు ఉండటం ఇలాంటి వాటిపై వారి సందేహాలను నివృతి చేసుకున్నారు. ఈ సమావేశానికి టిఆర్ఎస్ తరపున సత్యం యాదవ్ ,బీజేపీ తరపున టౌన్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున ఇద్రిస్ ,వైఎస్ఆర్పిపి తరపున బీడీ సామ్యూల్ ,ఎంఐఎం తరపున సాధాతుల్లా, సీపీఐ నుండి బాలకృష్ణ, సీపీఐ(ఎం) నుంచి కురుమూర్తి తదితరులు హాజరయ్యారు.

రాష్ట్రంలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలి

- నకిలీ విత్తనాల నియంత్రణకు సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

నకిలీ విత్తనాలను అరికట్టడంపై మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘు నందన్ రావు, పోలీస్ శాఖ ఉన్నత అధికారులతో కలిసి వానాకాలం సీజన్-2023 ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, వ్యవసాయశాఖ అధి కారులు, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు, కోట్లాది మందికి ఉపాధి కల్పించడం జరుగుతున్నదని, గడిచిన 9 ఏళ్లలో రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి 4.5 లక్షల కోట్లు కేటాయించడం జరిగిందని, దేశంలో మన కంటే రెండు, మూడు రెట్లు పెద్ద రాష్ట్రాల్లో సైతం ఇంత భారీగా ఖర్చు చేయలేదని అన్నారు. తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల విధానాల వల్ల వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని అన్నారు. ఈ వానాకాలం సీజన్ లో రైతులకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించడంతో పాటు ,పంట దిగుబడి అధికంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు. వానాకాలం సీజన్ కు సంబ ంధించి రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు, ఎరువుల ను స్టాక్ ఉంచుకోవాలని, ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా ప్రస్తుత కాలంలో నకిలీ విత్తనాలు మార్కెట్ లో దాదాపు మాయమయ్యాయని, అక్కడక్కడ ఉన్న కొంత మేర నకిలీని సైతం పూర్తిగా అరికట్టాలని, క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించి పక్క రాష్ట్రాల నుండి వచ్చే నకిలీ విత్తనాలు, ఎరువులపై దృష్టి పెట్టి పకడ్బందీగా నియంత్రించాలని అన్నారు.దేశంలో విత్తన అవసరాలలో దాదాపు 60% మేర తెలంగాణ నుంచి సరఫరా చేస్తున్నామని, దేశానికి విత్తన బాండాగారంగా తెలంగాణ ఆవిర్భవించిందని తెలిపారు.తెలంగాణలో ఉన్న విత్తన ఉత్పత్తి పరిశ్రమకు ఇబ్బంది కలగకుండా, నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలని, నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి నిఘా పెంచాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కోట్ల రూపాయలతో గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - మహమ్మదాబాద్



తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కోట్ల రూపా యలతో గ్రామాల అభివృద్ధి జరిగిందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు.మంగళవారం పల్లెబాటలో భాగంగా మండలంలో ఆముదాల గడ్డ తండా, గాదిర్యాల్, గువనికుంట తండా,చౌదర్పల్లి, పెద్దతాండ, మొకార్లబాద్, జూలపల్లి గ్రామాలలో తొలి రోజు పల్లెబాటలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. గ్రామాలలో సిసి రోడ్లు ప్రారంభించారు. మొకార్లబాద్ గ్రామంలో రూర్ బన్ నిధుల క్రింద 28 లక్షల నిధులతోప్రభుత్వ పాఠశాల నూతన భవనం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి,జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి, సర్పంచులు పెరికిటి వెంకట్రాంరెడ్డి, వెంకటమ్మ,శ్రీదేవి,రక్షిత శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాసులు, కిరణ్ కుమార్ రెడ్డి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసేవకు జీవితం అంకితం

- ఐక్యత అంబుల పాదలో అనేక సేవలు
- మార్నింగ్ వాక్ ప్రజా సమస్యల చెక్
- ఐక్యత చైర్మన్ గా రాఘవేందర్ రెడ్డి



మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి: మనం అనేకమంది రాజకీయ నాయకులు చూశాం. లేనిపోని వాగ్దానాలు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజల ముఖం చూడని వారు మనకు తెలుసు. ప్రజా సంక్షేమ పథకాలను పక్కదారి పట్టించి కోట్లాది రూపాయలను సంపాదించుకున్న వారిని చూసాం. భూ కబ్జాలు మట్టి వ్యాపారం మైనింగ్ వంటి అనేక పనుల ద్వారా వేలాది కోట్లను సంపాదించి ప్రజా సంపదను లూటీ చేసిన వారిని మనం చూస్తూనే ఉన్నాం. రాజకీయాలు కల్మషంగా మారిన ఈ తరుణంలో ఐక్యత ఫౌండేషన్ పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి బాధితులను బలహీన వర్గాలను ఆదుకుంటున్న చరిత్ర ఆయనది. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేరు వినగానే ప్రముఖ ఎన్నారై ఆపద్బాంధవుడు అని మనకు గుర్తొస్తుంది. ఐక్యత ఫౌండేషన్ అంబుల పొదలో ఇంకా ఎన్ని సేవా కార్యక్రమాలు ఉన్నాయో తెలియదు. మొదట ఫౌండేషన్ కార్యాలయాలు ప్రారంభించడంతోపాటు విద్యా వైద్యం కోసం కృషి చేశారు. ప్రభుత్వ దావకానాలు నాణ్యమైన వైద్యం అందించడానికి అంబులెన్స్ ఏర్పాటు చేసి దయాగునుడు అయ్యారు. నిరుద్యోగులకు ఉద్యోగం ఎలా ఏర్పాటు చేసి దిక్సూచిగా మారారు. మహిళకు ఉపాధి శిక్షణ కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నారు. ఇంకా ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతారు ఊహించడం కష్టమే. అతనే ప్రముఖ ఎన్నారై ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. నిరంతరం ప్రజాసేవకే నా జీవితం అంకితం అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. కల్వకుర్తి నియోజకవర్గం కేంద్రం లో సమయం దొరికినప్పుడల్లా మార్నింగ్ మార్నింగ్ వాక్ లో భాగంగా కాలనీలను పరిశీలించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు .టీ కొట్టు చౌరస్తా బస్టాండ్ కూడలిల వద్ద వద్ద ప్రజలతో ఇష్టా గోష్టిగా మాట్లాడుతున్నారు.అమెరికా పౌరసత్వాన్ని సైతం వదులుకొని తన మాతృభూమి సేవకోసం తన కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ అడుగు వేశారు.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కార్యక్రమాలకు హాజరు కావడమే కాక ఎవరికైనా ఏ సమస్య వచ్చినా ఆర్థికంగా ఇబ్బం దులు ఉన్న సహాయ సహకారాలు అందిస్తున్నారు. కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప పండుగ కళ్యాణోత్సవానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై గ్రామ ప్రజలందరికి పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. పండుగను ఉద్దేశించి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆ బీరప్ప స్వామి ఆశీస్సులు ప్రజల ందరిపై ఉండాలని, వొచ్చే పండుగ వరకు బీరప్ప గుడిలోనే పండుగ నిర్వహిం చుకోవాలని, ఈ గుడి నిర్మాణానికి ఫౌండేషన్ ద్వారా తమ వంతుగా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.



ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

నవతెలంగాణ- వనపర్తి

ఐకెపి ,వీవోఏల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని ఐకెపి, వివో ఏల సంఘం మండల కార్యదర్శి కవిత డిమాండ్ చేశారు. ఐకెపి, వివోఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహిళా సంఘం భవనం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారానికి 30వ రోజు కు చేరుకుంది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఐకెపి వివో ఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు.ఈ సమస్యల సాధన కోసం నిరవదిక సమ్మె కొనసాగుతున్నదన్నారు. సమ్మె విజయంతానికి వీవోఏ లందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘము మండల అధ్యక్షుడు దేవేందర్,శేఖర్, రాధ, అమృతరాజు, రాజు,సాలమ్మ దేవమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

మోడల్ కాలేజీలో దరఖాస్తు చేసుకోండి

నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మండల పరిధిలో గల అమడబాకుల మోడల్ కాలేజీలో ప్రవేశానికి విద్యార్థి విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి ఒక ప్రకటన లో కోరారు. చక్కటి వాతావరణం అందమైన బిల్డింగ్ ఉత్తమ ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నామని విద్యార్థి విద్యార్థినిలు ఆసక్తి చూపాలని ఆయన కోరారు విద్యార్థినిలకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి కలిగి ఉందని ఆయన తెలిపారు. కళాశాలలో ఎంపీసీ బీపీసీ,సీఈసీ, ఎంఈసి గ్రూపులు ఉన్నాయని ఒక గ్రూపులో 40 సీట్లు కేటాయించడం జరుగుతుందని ఈ సదా అవకాశాన్ని ఈనెల 25 వరకు ఉంటుందని త్వరపడి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. www.tsmodelschools.com మెయిల్ కు దరఖాస్తు చేసుకోగలరు

సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ వనపర్తి

ముందస్తు ప్రణాళికతో నాణ్యమైన విత్తనాలు సకాలంలో రైతులకు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నకిలీ విత్తనాల కట్టడి, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జిల్లాలో ముందస్తు ప్రణాళికతో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వానాకాలం సీజన్ కు సంబంధించి రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు, ఎరువుల ను స్టాక్ ఉంచుకోవాలని, ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా ప్రస్తుత కాలంలో నకిలీ విత్తనాలు మార్కెట్ లో దాదాపు మాయమయ్యాయని, అక్కడక్కడ ఉన్న కొన్ని నకిలీలను ఉక్కుపాదంతో అరికట్టాలని కలెక్టర్లను సూచించారు. అమాయకులకు ఇబ్బంది కలిగించరాదని, క్షేత్ర స్థాయిలో



సమాచారం సేకరించి పక్క రాష్ట్రాల నుండి వచ్చే నకిలీ విత్తనాలు, ఎరువులపై దృష్టి పెట్టి పకడ్బందీగా నియంత్రించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు, కోట్లాది మందికి ఉపాధి కల్పించడం జరుగుతున్నదన్నారు. గడిచిన 9 ఏళ్లలో వ్యవసాయ రంగానికి దాదాపు 4.5 లక్షల కోట్లు కేటాయించడం జరిగిందని, దేశంలో మన కంటే రెండు, మూడు రెట్లు పెద్ద రాష్ట్రాల్లో సైతం ఇంత భారీగా ఖర్చు చేయలేదని అన్నారు. తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల విధానాల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని, రైతులకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించడంతో పాటు పంట దిగుబడి అధికంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. దేశంలో ఉన్న విత్తన అవసరాలలో దాదాపు 60శాతం మేర తెలంగాణ నుంచి సరఫరా చేస్తున్నామని, దేశానికి విత్తన బాండాగారంగా తెలంగాణ ఆవిర్భవించిందని తెలిపారు. తెలంగాణలో ఉన్న విత్తన ఉత్పత్తి పరిశ్రమకు ఇబ్బంది కలగకుండా, నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలని, నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి నిఘా పెంచాలని మంత్రి తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, తనిఖీల సమయంలో గడువు తేది ముగిసిన విత్తనాలు అమ్మడం, లైసెన్స్ లేకుండా విక్రయాలు చేపట్టడం, హెచ్.టీ పత్తి విత్తనాల అమ్మకం, లైసెన్స్ ఇతరులకు అందించి విక్రయాలు చేపట్టడం, నకిలీ విత్తనాలు ఉండటం వంటి అంశాల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు, టాస్క్ ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో రైతుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ నకిలీ విత్తనాల పై కటిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కే. రక్షిత మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్, డిఎస్పీ ఆనంద్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అడవులను కాపాడడం అందరి బాధ్యత

- డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ స్వర్ణమూర్తి



వనపర్తి : సకల జీవులకు ఆధారమైన అడవులను సంరక్షించు కోవాల్సిన బాధ్యత మన అందరిదని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీ స్వర్ణ మూర్తి పిలుపునిచ్చారు. గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం నాలుగవ రోజు" మీట్ టుడే గెస్ట్ " కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ వనపర్తి జిల్లా వారు అడవి ప్రాధాన్యత సంరక్షణ విధానాలు అడవుల రకాలు అడవుల యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగినది. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, రిసోర్స్ పర్సన్ జ్యోతిర్మయి, చంద్రశేఖర్, వజీద్ తదితరులు పాల్గొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం మరి కుంటలో రెండవ రోజు శిక్షణ శిబిరం విజయవంతంగా నడపబడుతున్నది స్పీడ్ మాథ్స్ ,మ్యాజిక్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది రిసోర్స్ పర్సన్ గా రఘు,నాగ శేషి శిబిర ఆర్గనైజర్ నారాయణ పాల్గొన్నారు.

కొత్తకోట : సకల జీవులకు ఆధారమైన అడవులను సంరక్షించు కోవాల్సిన బాధ్యత మన అందరిదని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ స్వర్ణ మూర్తి పిలుపునిచ్చారు. బుద్ధారం గ్రామంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం నాలుగవ రోజు మీట్ టుడే గెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ వనపర్తి జిల్లా వారు అడవి ప్రాధాన్యత సంరక్షణ విధానాలు అడవుల రకాలు అడవుల యొక్క ప్రాధాన్యతను వివరించారు. జిల్లా కేంద్రంలోని మర్రి కుంటలో రెండవ రోజు శిక్షణ శిబిరం విజయవంతంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో స్పీడ్ మాథ్స్ ,మ్యాజిక్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా రఘు,నాగ శేషి శిబిర ఆర్గనైజర్ నారాయణ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్, అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, రిసోర్స్ పర్సన్ జ్యోతిర్మయి, చంద్రశేఖర్, వజీద్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట మున్సిపాలిటీల అభివృద్ధికి 10 కోట్లు నిధులు మంజూరు : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - కొత్తకోట

దేవరకద్ర నియోజకవర్గం లోని కొత్తకోట భూత్పూర్ రెండు మున్సిపాలిటీలకు 5 కోట్ల చొప్పున 10 కోట్లు నిధులు మంజూరు అయ్యా యని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి కేఆర్ఎస్, మంత్రి కేటీఆర్ సహ కారంతో కొత్తకోట భూత్పూర్‌ను మున్సిపాలిటీ లుగా చేసుకోవడం జరిగి ందని ఎమ్మెల్యే అన్నారు. వాటి అభివృద్ధికి ఒక్కో మున్సిపాలిటీ కి 10 కోట్ల చొప్పున రెండు మున్సిపాలిటీ లకు 20 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న రెండు మున్సిపాలిటీలు విజ్ఞప్తి మేరకు మంత్రి కెటిఆర్ ఒక్కో మున్సిపాలిటీ కి 5 కోట్ల చొప్పున రెండు మున్సిపాలిటీ లకు 10 కోట్ల నిధులను మంజూరు చేశారని పేర్కొన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీ లోని అన్ని తాండా లకు బీటీ రోడ్లను మంజూరు చేసుకొని వాటిలో కొన్నిటిని పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమాలతో పాటు రోడ్డు వైడలింగ్ కూడలిలా అభివృద్ధి మినీ స్టేడియం సీసీ రోడ్ల నిర్మాణాలు, హరితహారం చేపట్టి అభివృద్ధి చేసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గం లోని రెండు మున్సిపాలిటీ లకు అభివృద్ధికి ఈ ప్రాంత అభివృద్ధికి అదనంగా నిధులు మంజూరు చేస్తూ ప్రోత్సాహం ఇస్తున్న ముఖ్యమంత్రి, మంత్రి కేటీఆర్‌కి,ఎల్లప్పుడూ సహకారాన్ని అందిస్తున్న మంత్రులు శ్రీనివాస్ గౌడ్,నిరంజన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



సీఎం క్రీడలు ప్రారంభం..,



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మిని స్టేడియం నందు సీఎం క్రీడలను మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడాకారులు సద్విని యోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఆత్మకూరు పట్టణ సమీరా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మండల పరిషత్ వైస్ చైర్మన్ కోటేశ్వర్ జెడ్పిటిసి శివరంజని, మునిసిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ , వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు , ఎంఈఓ భాస్కర్ సింగ్, పి ఎస్ ఎస్ చైర్మన్ గాడి కృష్ణమూర్తి ,లక్ష్మీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణ ,చే, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

అమరచింత : అమరచింత పట్టణంలో మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ పోటీలను మున్సిపల్ చైర్మన్ మంగమ్మ ప్రారంభించారు. ఇటీ కార్యక్రమంలో జడ్పిటిసి సరోజ, ఎంపీపీ చుక్కా మాలతి, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, ఎంపీడీవో జ్యోతి ,క్రీడాకారులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు. మదనాపురం నందు మంగళ వారం ఉదయం కబడ్డీ పోటీలను తహసిల్దార్ నరేందర్ టాస్ వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్రం, ఎంపీపీ పద్మావతమ్మ ,క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డెంగ్యూ డే

నవతెలంగాణ- వీపనగండ్ల



డెంగు నివారణ పట్ల ముం దస్తు జాగ్రత్త లు పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీ కృష్ణ అన్నారు మండల కేంద్రంలో డెంగ్యూ డే సందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం అది ప్రబ్లే విషయాలపై వివరించారు జూన్, జూలై నెలలో కురిసే వర్షాల్లో డెంగ్యూ ఎక్కువగా ప్రబలే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మంజుల ,రామచంద్రమ్మ జాంగిర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

రైతుల దోపిడిని నిలువరించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ - ఆత్మకూరు



రైతుల శ్రమ దోపిడీ దోచుకుంటున్న మిల్లర్లపై జిల్లా కలెక్టర్ కు మంగళవారం వినతి పత్రం ఇచ్చినట్లు వనపర్తి జిల్లా కిషన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల శ్రమ దోపిడి దోచుకుంటూ తడిసిన ధాన్యం పేరుతో రైతు మిల్లర్ల రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారని జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలో అకాల వర్షానికి తడిసి రంగు మారి మొలకెత్తి ధాన్యాన్ని కి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో హమాలీల కొరత, లారీలు సరిపడినన్ని లేక పోవడం వలన ధాన్యం కాంటా లు కాకుండా ధాన్యం కుప్పలు బస్తాలు కేంద్రాలలోనే ఉండిపోతున్నాయని ,మళ్ళీ వర్షాలు వస్తే తడిసి మొలికేతే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం పేరుతో క్వింటాల్కు 10 కేజీలు రైస్ మిల్లర్లు తీసివేస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పి క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయకుండా కొరీ లు పెడుతున్నారని అన్నారు. కావున అధికారులు స్పందించి లారీల కొరత లేకుండా తడిసిన రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని తగు చర్యలు చేపట్టాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్ ,వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయు ఖాన్ ,ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీలత రెడ్డి ,జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్ ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్ ,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్ పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ప్రాణాంతక వ్యాధులు దూరం



వనపర్తి : పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను పాటించి డెంగ్యూ వంటి ప్రాణా ంతక వ్యాధుల నుండి రక్షణ పొందాలని ఆర్డీవో పద్మావతి సూచించారు. మంగళవారం "జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం" సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని ఆర్డిఓ. పద్మావతి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆవాసాలలో, పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, నీరు నిల్వ ఉన్నట్లయితే దోమల లార్వాల ద్వారా డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుందని ఆమె తెలిపారు. 2022 సం.లో (42) కేసులు నమోదు కాగా, 2023 సం.లో ఇప్పటి వరకు (06) కేసులు నమోదు అయినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, డి ఎం హెచ్ ఓ రవిశంకర్, ఏవో సాయినాథ్, జిల్లా అధికారులు, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పట్టణంలో మంగళవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో డెంగ్యూ సందర్భంగా ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ. ప్రజలు డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తమ ఇంటి పరిసరాలలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి అయుబ్ ఖాన్, ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ గౌడ్, పట్టణంలోని ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ,తదితరులు పాల్గొన్నారు.

నిరంతర క్రియాశీలుడు... మృదు స్వభావి

- రాష్ట్ర సాధన మొదలుకొని బంగారు తెలంగాణలో భాగస్వామ్యం
- బీఆర్ఎస్ నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి

పదవులు కోసం వెంపర్లాడడు. అలాగని పార్టీ నిర్మాణం కోసం వెనకాడడు. అది నాయకత్వం ఇచ్చిన ప్రతి పిలుపును దిగ్విజయంగా అమలు చేస్తాడు. గతంలో అవకాశం ఇచ్చినట్లే ఇచ్చి సాంకేతిక కారణాల వలన ఇతరులకు కేటాయించారు. ఈసారి ఈక్వేషన్స్ ఎలా ఉన్నా అవకాశాలు వస్తాయని ఆశిస్తున్నాను. ప్రజలు నాకు అండదండగా ఉన్నారని ప్రజల మధ్య నిరంతరం కృషి చేస్తున్న నన్ను ప్రజలు ఈ సారి ఆశీర్వదిస్తారని సంపూర్ణంగా నమ్ముతున్నానని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశ నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన బీఆర్ఎస్‌లో తన ప్రస్తావన గురించి సుదీర్ఘంగా మీడియాతో తన అనుభవాలను పంచుకున్నారు.

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవ తెలంగాణ: మీ రాజకీయ ప్రస్థానం ఎలా మొదలైంది ?

గోలీ : విద్యార్థి దశ నుంచి సంఘాలలో పనిచేసే సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేవాడిని.కాంగ్రెస్ అనుబంధం యువజన సంఘమైన ఎన్ఎస్‌యూఐ యువజన సంఘంలో పనిచేశాను. 1989 -94 లో జరిగిన ఎలక్షన్లలో సుధీర్ కుమార్ రెడ్డి గెలుపు కోసం శాయి శక్తుల పని చేశాను. వైయస్ ఈ రాష్ట్రంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. నాటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాను.



నవ : విద్యార్థి దశ నుండి నేటీ వరకు ప్రజల మధ్యనే ఉంటున్న మీరు ప్రజా ప్రతినిధిగా ఎందుకు రాలేదు.

గోలి : నిత్యం ప్రజల మధ్య ఉంటున్న నేను ఏనాడు కూడా లాబీయింగ్ చేయలేదు. పైరవీల ద్వారా పదవులు పొందాలన్న ఆలోచన నాకు లేదు. అధిష్టానమే గుర్తించి ప్రజల మనిషి ఎవరో నిర్ణయిస్తారన్న నమ్మకం నాకుంది. ప్రజాబలం యువ శక్తి నాకు అండగా ఉంది. ఎన్నికలు ఏవైనా పార్టీ ఎవరికి అవకాశం కల్పించిన గెలుపు కోసం చిత్తశుద్ధితో పనిచేశాను. పార్టీ ప్రతిష్ట పెంచడానికి అహర్నిశలు కృషి చేశాను. ఎన్నికలే కాకుండా ప్రభుత్వపరంగా పథకాల విషయంలోనూ పార్టీ కార్యక్రమాలలోనూ ఏ పిలుపునిచ్చిన విజయవంతం చేసేలా పనిచేశాను.2009లో కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని మొదట అన్నారు. ఆ తరువాత సిట్టింగ్ ఎమ్మెల్యే కిష్టారెడ్డికి అవకాశం కల్పించారు. ఆయన గెలుపు కోసం అవిరల కృషి చేశాను. 2012లో టీఆర్ఎస్ పార్టీలోకి వచ్చి ఇప్పటిదాకా పనిచేస్తున్నాను.2018లో జరిగిన ఎన్నికల్లో జైపాల్ యాదవ్ గెలుపు కోసం పని చేశాను.

నవ : ఇప్పుడు టీఆర్ఎస్ లో మీరు ఎటువంటి పాత్ర పోషిస్తున్నారు ?

గోలీ : టీఆర్ఎస్ సైన్యాధిపతిగా ఈ ప్రాంత ప్రజల గుండెల్లో ఉన్నాను. ఏ చిన్న కార్యక్రమంలో జరిగిన ప్రజలు బాధల్లో ఉన్న వెళ్లి సమస్యను అడిగి తెలుసుకునే విధంగా ప్రయత్నం చేస్తున్నాను. మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు వచ్చి సంక్షేమ పథకాలను ప్రారంభించే సమయంలో నేను క్రియాశీల పాత్ర పోషిస్తున్నాను.

నవ : మీరు ఇప్పటివరకు ఎటువంటి బాధ్యతలు నిర్వహించారు ?

గోలీ : యూత్ జనరల్ సెక్రెటరీగా స్పోర్ట్స్ చైర్మన్‌గా ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా పదవులు నిర్వహించారు. టీఆర్ఎస్ లో క్రియాశీలక పార్టీ సభ్యునిగా నాయకునిగా ఈ ప్రజల గుండెల్లో చోటు చేసుకున్నాను.

నవ : ఎన్నికల్లో ఈసారి మీకు టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయా ?

గోలీ : ఈసారి 100శాతం టికెట్ నాకే వచ్చే అవకాశాలున్నాయి. అధిష్టానం నాకు న్యాయం చేస్తారన్న చేస్తారన్న నమ్మకం ఉంది. ఈ ప్రాంత ప్రజలు కొత్త వ్యక్తిని ఎమ్మెల్యేగా చూడాలని కోరుకుంటున్నారు. అందరి మనసులో నేనున్నాను. మా యొక్క గుణగణాలు ఈ ప్రాంత ప్రజలకు తెలుసు. ఎటువంటి ఈక్వేషన్స్ చూసిన ఈసారి నాకే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నవ : కల్వకుర్తిలో ఇంకా ఎటువంటి సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయి ?

గోలీ : అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయి. సాగునీటి సమస్య చివరి ఆయకట్టుకు ఉంది. సీసీ ,బీటీ రోడ్లు నిర్మించాల్సి ఉంది. స్థానిక ఎమ్మెల్యే తన బాధ్యతను మరవడం వల్లే ఈ నియోజకవర్గ ప్రజలు దూరమయ్యారు. అందుకే కొత్త నాయకుని వైపు ప్రజలు చూస్తున్నారు.

నవ : అధిష్టానం మీ పట్ల ఎలా ఉంది ?

గోలీ : వచ్చే ఎన్నికలలో కలకుర్తి నియోజకవర్గం నుంచి నాకు టికెట్ ఇచ్చే అవకాశం కనిపిస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు లాతో టచ్ లో ఉన్నాను. వారు సానుకూలంగా స్పందిస్తున్నారు. చాలామంది నాయకులు పనులు చేయకుండానే సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారు. నేను చేసిన సహాయం కంటే తక్కువగానే మీడియాలో వస్తున్నాను. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు.

నవ : ప్రజలకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి ?

గోలీ: నిత్యం ప్రజల మధ్యన ఉన్న నాయకులను గెలిపించుకోవాలి. అప్పుడే ప్రజా సమస్యలు వారికి తెలుస్తాయి. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రజల మధ్య ఉన్న నాయకులు ఎవరో ఈ ప్రజలకు తెలుసు. ఎన్నికల విషయంలో నేను స్నేహపూర్వకంగా వివరిస్తాను. కొత్తవారికి అవకాశం కల్పిస్తే మంచిది. ఓటర్లు ఎవ్వరు స్థానిక ఎమ్మెల్యేకు అనుకూలంగా లేరు. వివిధ సర్వేలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంత అభివృద్ధి కోసం కొత్తవారికి అవకాశం కల్పించి అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాం.

మృతురాలి కుటుంబాన్ని జూపల్లి పరామర్శ

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని సంగి నేనిపల్లి గ్రామానికి చెందిన సంఘన మౌని, ఉత్తరమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రామానికి చేరుకొని ఉత్తరమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన పిలికి, రాజు గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. జిల్లా ఎంపిటిసిల పోరం అధ్యక్షులు జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఇంద్రకంటి వెంకటేష్ జూపల్లి అనుచరులు ధనుంజయుడు చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీ ఆరో వార్డు నందు చిన్నపాగా కృష్ణయ్య గారు అనారోగ్య కారణాలతో మంగ ళవారం చనిపోయాడు. ఇది విషయం తెలుసుకున్న మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు వారి కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. దహన సంస్కరణ నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అంది ంచారు.కార్యక్రమంలో పండ్ల బుచ్చన్న, మల్లికార్జున్, సవరమ్మ, వెంకటమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : కొత్తకోట పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన జనంపల్లి భాగ్యమ్మ (60) కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న జె.ఎస్. రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల (శవ పేటిక) నిమిత్తం రెండు వేల ఐదు వందల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు జె.సతీష్ రాజు, క్రైస్తవ సామాజిక పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జె.షిమీయాసోన్, ఆశీర్వాదం, ఏసు పాల్గొన్నారు.

17, 18 తేదీల్లో జెడ్పిస్థాయి సంఘం సమావేశాలు

వనపర్తి : జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలు ఈ నెల 17, 18వ. తేదీలలో వనపర్తి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రావణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ, మూడవ, నాలుగవ, ఐదవ స్థాయి సంఘం సమావేశాలు ఈ నెల 17వ తేదీన, ఒకటవ, ఆరవ, ఏడవ స్థాయి సంఘం సమావేశాలు ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థాయి సంఘం సభ్యులు, జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన తెలిపారు.

విజేతలకు బహుమతులు ప్రధానం



వీపనగండ్ల : మండల కేంద్రంలో సీఎం కప్ టోర్నీలో భాగంగా మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన లకు విజేతలకు ఎంపీపీ కమలేశ్వరావు, రైతుబంధు మండల అధ్యక్షులు ఎత్తం ,కృష్ణయ్య యాదవ్, బహుమతులు ప్రధానం చేశారు కార్యక్రమంలో సర్పంచ్ నరసింహారెడ్డి ఎంపీడీవో కథలప్ప డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్ ఆర్ఐ మూర్తి డైరెక్టర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

కార్మికుల ఉచిత ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ - కొత్తకోట

అసంఘటిత కార్మికులు ఈ..శ్రమ్ కార్డు పొంది ఉచిత ప్రమాద బీమా పొంది..కుటుంబానికి ఆసరాగా నిలవాలని వనపర్తి జిల్లా జడ్జి జానకి అన్నారు.మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కార్యాలయంలో ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా జడ్జి శ్రీమతి జానకి పాల్గొని అసంఘటిత కార్మికులకు ఈ శ్రమ్ కార్డు ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించి ప్రసంగించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ సభాధ్యక్షత వహించగా..వనపర్తి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ విశిష్ట అతిథిగా వచ్చారు. అనంతరం ఈ..శ్రమ్ కార్డుకు సంబంధించిన వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జే.శ్రీనివాస్, కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ రవీందర్, రెవెన్యూ అధికారి రమేష్ నాయక్,జిల్లా న్యాయ వాదులు,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటయ్య మున్సిపల్ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులతో పాటు తాపీ కార్మికులు,రిక్షా కార్మికులు, మున్సిపల్ కార్మికులు,హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
బుధవారం 17 మే 2023



క్రీడలతో మానసిక ఉల్లాసం



పెంట్లవెల్లిలో..

నవతెలంగాణ - వంగూరు

క్రీడలు శరీర దారుఢ్యానికి చాలా ఉపయోగపడతాయని ఎంపీడీవో విజయభాస్కర్ అన్నారు. మంగళవారం సీఎంకప్ అనే పేరుతో ప్రభుత్వ పాఠశాలలో క్రీడలు ప్రారంభించారు. ఆసక్తి ఉన్న ఎవరైనా అథ్లెటిక్స్ క్రీడలు ఫుట్బాల్ వాలీ బాల్, కబడ్డీ మండల స్థాయి క్రీడలు గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడంతో పాటు జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లాలుయాదవ్, పీఈటీలు, వరలక్ష్మి ప్రసాద్, బాల స్వామి, శ్రీను, శ్రీశైలం క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

పెంట్లవెల్లి : క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కల్గి ఉంటుందని ఎంపీడీవో రామయ్య, తాసిల్దార్ దామోదన్ అన్నారు. మంగళ వారం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి ఆటల పోటీలు కొనసాగుతున్నాయి. వాలీబాల్, కబడ్డీ, కోకో, పెంట్లవెల్లి, సింగవరం, జటప్రోల్, మంచాలకట్ట గ్రామాల నుంచి విద్యార్థులు పాల్గొని తలపడు తున్నాయని వారు తెలిపారు. ఈ క్రీడలు అథ్లెటిక్, వాలీబాల్, కబడ్డీ, కోకో, ఫుట్‌బాల్ ఆటలు ఉంటాయని ఆసక్తి ఉన్న విద్యార్థులు, విద్యార్థినులు క్రీడలో పాల్గొనేందుకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసు కోవాలని వారు కోరారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రంగినేనిశ్రీధర్, ప్రతాప్ సింగ్, జాను నాయక్ పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత



నవ తెలంగాణ -కందనూలు

మండలంలోని కుమ్మెరకు చెందిన పల్లెమధు, కృష్ణయ్య గత కొన్ని రోజులు గా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న విషయం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి రాగా వారికి సీఎం సహాయనిధి నుంచి రూ. 2లక్షల 50 వేల ఎల్‌వోసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు.

పరిశుభ్రతతోనే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చు



నవ తెలంగాణ -వంగూరు

పరిశుభ్రతతోనే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చు అని సీహెచ్ సుధాకర్ అన్నారు. డెంగ్యూ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రాకుండా నివారణ చర్యలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి నిల్వ ఉన్నటువంటి నీటిని తొలగించాలని, మన ఇంటి పరిసర ప్రాంతంలో పాత టైర్లు నీటితొట్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాణమ్మ, పద్మ, రోజమ్మ, స్టాఫ్ నర్స్ శైలజ, ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

రైస్ మిల్లర్లు వెంటనే కొనుగోలు చేయాలి



నవతెలంగాణ- కోడేరు

మండలంలోని వివిధ వరి కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నటువంటి సమయంలో ఎండిన వడ్లను రైస్ మిల్లర్ల యజమానులు సరైన సమయానికి కొనుగోలు చేయడం లేదని రైతులు మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన వారు రైతుల సమస్యలను చర్చించి దీనికి అన్నిటికి కారణం రైస్ మిల్లర్ల యజమానుల తప్పిదంతోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రైస్ మిల్లర్ల యజమానులను సింగిల్‌విండో కార్యాలయానికి పిలిపించి రైస్‌మిల్లర్ల యజమానులతో మాట్లాడి రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్క రైస్‌మిల్ యజ మానులు వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఎవరైనా రైతులు వడ్లను రైస్ మిల్లర్ల వద్దకు తెచ్చిన వెంటనే 24 గంటల్లోనే హమాలి వారితో దింపించే మార్గం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దురెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్‌గౌడ్, సర్పంచ్ వెంకట్‌స్వామి, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, సింగిల్ విండో డైరెక్టర్ నరసింహారెడ్డిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సుగుణచారి, రాజు, లక్ష్మణ్, రైస్ మిల్లర్ల యజమానులు శ్రీను, శివయ్య ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: ఎమ్మెల్యే

వెల్దండ: ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపీపీ విజయ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీటీసీ లు మోతీలాల్ నాయక్ , చక్రవర్తిలు ప్రజా సమస్యలు పరిష్కరిం చడంలో అధికారులు నిర్లక్షం చేస్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. గ్రామ పంచాయతీకి నిధులు మంజూరు కావడం లేదని బీఆర్ఎస్ సర్పంచ్ లు నిరసన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్షం పై ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. జెడ్పీటీసీ విజితారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏవో మంజుల, ఎంపీవో సునీత, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు గుత్తి వెంకటయ్య, రాములు, సర్పంచ్‌లు దార్ల కుమార్, రామచంద్రా రెడ్డి, అంజయ్య, పత్యా నాయక్, కుమార్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం..

మండల సమావేశంలోఎంపీటీసీ మోతిలాల్ నాయక్ మా ట్లడుతూ నిబంధనలకు విరుద్ధంగా మండలసమావేశం ఏర్పాటు చేశారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. అప్పులు చేసి ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులు చేస్తే నిధులు మంజూరు కాక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీటీసీ మోతిలాల్ నాయక్, అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల మధ్య కొద్ది సేపు మటల యుద్ధం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపా ల్ యాదవ్ కల్పించుకొని సభను సజావుగా కొనసాగించారు.

వాతావరణ మార్పులకు

అనుగుణంగా పంటలు వేయాలి

నవతెలంగాణ- వెల్దండ

రైతులు వాతావరణంలో వస్తున్న మార్పులకు తగినట్టుగా తమ సాగు చేసే పంటలు చేయాలని రాజేంద్రనగర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు కిరణ్ , స్పందనలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని పెద్దాపూర్‌లో వరిపంట పై పరిశోధనలో భాగంగా ఏప్రిల్, మే నెలలో వడగండ్ల వాన, వాతావరణం మార్పుల వల్ల సంభవించే వరి పంట నష్టంపై సలహాలు, సూచనలపై రైతులతో కలిసి చర్చించి పంట కాల వ్యవ ధిలో మార్పులు, ముందస్తు పంట కోతపై, పంట నాటు విధానంలో మార్పులు చేర్పుల పై సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికాలు సురేష్, గణేష్, డాక్య, పెద్దాపూర్ రైతులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి హామీ

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

వీఆర్ఏల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరి ష్కారానికి చొరవ చూపుతానని రాష్ట్ర మహిళ, మాతా శిశువు, గిరిజన మహిళా సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ హామీ ఇచ్చారు. మంగళవారం అచ్చంపేట నియో జకవర్గంలోని పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి సత్యవతి రాథోడ్‌ను అచ్చంపేట డివిజన్ వీఆరోఏలు కలిసి తమ సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ద్వారా వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన మంత్రి వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు శోభారాణి, చాంద్ బీ, అనిత, ఉమా, సాజిద్, బుద్దుల ఆంజనేయులు, మహేష్, నిరంజన్, ఆంజనేయులు, మోర చిట్టయ్య, మందుల రాములు, కృష్ణ, రాంగో పాల్, హన్మంత్, పరమేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులకు ఒక స్వర్ణయుగం

- రాష్ట్ర గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



నవ తెలంగాణ- అచ్చంపేట రూరల్

కేసీఆర్ ప్రభుత్వం గిరిజనులకు ఒక స్వర్ణయుగమని రాష్ట్ర గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూర్, గిరిజన తండాల్లో పర్యటించి 85.5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థపనలు చేశారు. దీంతోపాటు సీటీడీఏ ద్వారా చెంచుల జీవనోపాధికోసం 250 కుటుంబాలకు ఒక్కో కుటుం బానికి లక్ష రూపాయల విలువ చేసే యూనిట్లను అందజేశారు. అదేవిధంగా ఆర్‌డీటీ ద్వారా 250 కు టుంబాలకు లక్ష రూపాయల విలువ గల యూనిట్లను పంపిణీ చేశారు. అమ్రా బాద్ మండలం మన్ననూర్‌లో చెంచులక్ష్మి రెస్టారెంట్, గిరిజనా భివృద్ధి శాఖ ద్వారా రు. 90 లక్షల వ్యయంతో నిర్మించిన వ్యాధి నిర్ధారణ కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. చెంచులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసిన మంత్రి జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం షెడ్యూల్ ట్రైబ్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుంచి రూ. 2.25 కోట్ల అంచనాలతో చెంచుపల్లు తాండా నుంచి లక్ష్మాపూర్ వరకు 2.4 కి.మీ బీటీ రోడ్డు, లక్ష్మాపూర్ నుంచి శంకరయ్య గుట్ట తాండకు 105 లక్షలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. తండాలో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా లంబాడీ మహిళలతో కలిసి నృత్యం చేసి ఉ త్సాహపరిచారు. జాజల తాండా బీటీ రోడ్డుకు రూ.120 లక్షలు, సర్వారెడ్డి పల్లితాండాకు రూ. 175 లక్షలు, దాస్య తండాకు రూ.105 లక్షలు గుట్టమీద రూ.70 లక్షలు రెసిడెన్షియల్ స్కూల్ కాంగ్రెస్‌కు రూ.500 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా చెంచుల స్వయంఉపాధి ఆర్థిక సాధికా రతకోసం అమరగిరి ఫిష్ స్టోరేజ్ యూనిట్ 35 లక్షలు ఎల్లగ్గర్ ఫిష్‌స్టోరేజ్ యూనిట్‌కు 35 లక్షలు, రేకుల వలయం ఫిష్ స్టోరేజ్‌కు 35 లక్షలు, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్ కు 5.5 లక్షలు, హని యూనిట్ రూ.2.70 లక్షల విలువగల యూనిట్లను పంపిణీ చేశారు. అనంతరం శ్యాం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. స్వతంత్రం వచ్చాక 67 సంవత్సరాలు పాలించిన ప్రభుత్వాలు ఒక ఎత్తు అయితే కేవలం 9 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర పరి పాలన ఒక ఎత్తు అన్నారు. అందుకే గిరిజనులకు ఈ 9 సంవత్సరాలు స్వర్ణయుగం లాంటిది అన్నారు. చెంచులకు, గిరిజనులకు ఆరోగ్యంకోసం పల్లె దవాఖానాలు, 132రకాల వైద్యనిర్ధారణ పరీక్ష కేంద్రం, విద్య కోసం గురుకుల పాఠశాలలు పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 25 నియోజక వర్గాల్లో ఒక్కో నియజకవర్గంలో రూ. 2 కోట్ల వ్యయంతో సేవాలాల్ గిరిజన భవనాలు నిర్మించేందుకు మంజూరు చేసినట్లు తెలిపారు. స్థానిక శాసన సభ్యుల అభ్యర్థన మేరకు అచ్చంపేట సేవాలాల్ భవనానికి అదనంగా మరో కోటి రూపాయలు, మద్దిమాడుగు ఆంజనేయ స్వామి దేవస్థానం దగ్గర భక్తుల సత్రం కొరకు కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గు వ్వల బాలరాజు మాట్లాడుతూ.. ఈ రోజు శంఖుస్థపన చేసిన పనుల్లో నాణ్యత లో పం లేకుండా దగ్గరుండి పూర్తి చేయిస్తామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న జెడ్పీచైర్ పర్సన్ శాంతకుమారి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక వర్గానికి సంబంధించిన అవసరాలు, వారి ఆర్థిక సాధికారతకోసం వివిధ అభి వృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. అదనపు కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ.. జిల్లాలో 14500 మంది చెంచుల నివసిస్తున్నారన్నారు. వారి ఆరోగ్య, విద్య, ఆర్థిక అభివృద్ధికి అన్ని రకాలైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలి యజేశారు. చెంచులకు 102 పక్క ఇళ్లు, ఆరోగ్య కేంద్రాలు, సోలార్ లైట్లు, తాగు నీరు, స్వయం ఉపాధికి ఆర్థిక సహకారం, గర్భిణీ, పిల్లలకు ప్రత్యేక మైన పౌష్టికా హారం అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ సంయుక్త కార్యదర్శి సర్వేశ్వర రెడ్డి, సీఈ. జ్యోతి, మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మార్కెటింగ్ చైర్మన్ బి. అరుణ, పదర జెడ్పీటీసీ రాంబాబు, జెడ్పీటీసీ మంత్రియ నాయక్, ఎంపీపీ శాంతబాయి, బీఆర్ఎస్ నాయకులు గోపాల్, తులసిరాం, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల హక్కులకు రక్షణ కల్పిస్తాం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు

నవతెలంగాణ-బిజినేపల్లి

కన్నబిడ్డల ఆదరణకు ప్రేమ ఆప్యాయతలకు దూరమై అనాథ శరణాలయంలో బ్రతుకులు వెలదీస్తున్న వృద్ధుల హక్కులకు భంగం కలగకుండా రక్షణ కల్పించేందుకు సహకరిస్తామని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ప్రశాంతి నిలయం వృద్ధ ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు తమ హక్కులు, పరిరక్షణ అనే అంశంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ యజమాని అయిన వ్యక్తి తన కుటుంబం అభివృద్ధికోసం తన జీవితాన్ని సర్వస్వాన్ని ధారపోసి అభివృద్ధి చేస్తాడని అన్నారు. కనిపెంచిన పిల్లల నుంచి ప్రేమ ఆప్యాయతలకు నోచుకోకుండా, నిరాదరణకు గురై వృద్ధ శ్రమాలను ఆశ్రయిం చడం మనసును బాధకలిగించే విషయమన్నారు. దీనికోసం తమకు ఎలాంటి రక్షణ కావాలన్నా న్యాయపరంగా సహకారం అందిస్తామన్నారు. కొల్లాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలికి పెన్షన్ విషయంలో తన బొటనవేలును కంప్యూటర్ గుర్తించలేని సమస్యతో పెన్షన్ ఇవ్వడంలేదని, కాబట్టి తనకు పెన్షన్ ఇప్పించాలని న్యాయమూర్తిని కోరారు. దీనికి స్పందించిన న్యాయమూర్తి వృద్ధురాలు బ్యాంకు వివరాలు, ఆధార్ నెంబరు వివరాలు తీసుకున్నారు. ఆమెకు పెన్షన్ అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మరో మహిళ తన కూతురు ఎక్కడుందో తెలియదని తన కూతురిని చూపించాలని న్యాయమూర్తిని వేడుకున్నారు స్పందించిన న్యాయమూర్తి తన కూతురు ఎక్కడున్నా సమాచారం సేకరించి ఆశ్రమానికి తీసు కువచ్చి చూపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం న్యాయమూర్తులు వృద్ధులకు పళ్లు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో నీ వృద్ధుల పడకగదులను పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ శ్రీమతి జి. సబిత, జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. మధుసూదన్‌రావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎసీపీ శ్రీరాం ఆర్య, సూపరింటెండెంట్ దేవిక, సీనియర్ న్యాయవాది బాబు పియర్స్, ఆశ్రమ నిర్వాహకురాలు, న్యాయవాది వి. రాంబాబు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



ఐకేపీ, వీవోఏల సమస్యలు పరిష్కరించాలి



కోడేరులో..



తెలకపల్లిలో..

- వ్య.కా.స జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహా

నవతెలంగాణ-కోడేరు

ఐకేపీ, వీవోఏల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. నరసింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం వీవోఏల నిరవధిక సమ్మెలో భాగంగా వారికి మద్దతు తెలిపి మాట్లాడారు.. ఐకేపీ, వీవోఏలను సెర్ప్‌ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇచ్చి పదిలక్షల సాధారణ భీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీవోఏలకు సెర్ప్‌నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. అదేవిధంగా గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వీవో ఏల వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలన్నారు. అలాగే వీవోఏలతో ఆన్లైన్ పనులు చేయించకూడదన్నారు. వీవోఏలపై మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున వారికి మహిళా సంఘాల ఒత్తిడి తగ్గించాలన్నారు. అర్హులైన వీవోఏలకు సీసీలుగా ప్రమోషన్స్ కల్పించాలన్నారు. వీవోఏలకు వ్యవసాయ కార్మిక సంఘం ఎల్లవేళలా మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.

తెలకపల్లి: వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకురూ. 26వేలరూపాయలు చెల్లించాలని కోరుతూ చేపట్టిన సమ్మె దీక్షలు మంగళవారంతో 30వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవంత్సరాల నుంచి మహిళా సంఘాలకు వీవోఏలు ఆర్థికంగా, సామజికగా సేవలు అందిస్తున్నామని అయినా కనీస వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షరాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కో-శాధికారి మల్లేష్, ఖాజాజి, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఐకేపీ, వీవోఏలు సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేస్తున్న సమ్మె మంగళవారంతో 30వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ మాట్లాడుతూ.. ఐకేపీ, వీవోఏలపై ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలన్నారు. వీవోలకు కనీస వేతనం రూ. 26 వేల రూపా యలు ఇవ్వాలని చట్టంలో ఉన్న పాలకవర్గాలు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ఐకేపీ, వీవోఏలు చేస్తున్నటువంటి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీవోఏలను సెర్ప్‌ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం దిగొచ్చి వీవోల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ, వీవోఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ , సంఘం అధ్యక్షుడు కే వెంకటస్వామి, మురళిమోహన్, మధు, ప్రకాష్, చెన్నమ్మ, వసంత, బాలకృష్ణ, నరసింహ, బాలకృష్ణ, నాయకులు మురళి, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు: మండల కేంద్రంలో వీవోఏలు నిరవధిక సమ్మెలో భాగంగా ఐకేపీ, వీవోఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మీసాల జంగయ్య మాట్లాడుతూ.. ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని, రూ. 10 లక్షల సాధన బీమా ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బండపల్లి రామస్వామి, ఉపాధ్యక్షురాలు సువర్ణ, కో-శాధికారి రాజేందర్, సహాయ కార్యదర్శి లక్ష్మి, సభ్యులు రవి, విష్ణు, లక్ష్మమ్మ, భాస్కర్, గంగా, వీరయ్య, సైదులు, జ్యోతి, సంధ్య పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో..



వంగూరులో..

నేడు పాలిసెట్ పరీక్ష

- పరీక్షకు అన్ని ఏర్పాట్లు సిద్ధం
- జిల్లా కో- ఆర్డినేటర్ కమర్ షాజహాన్ సుల్తాన



నవతెలంగాణ- కందనూలు

ఈ నెల 17న జిల్లాలో నిర్వహించబడే పాలిసెట్ పరీక్షకు అన్నిఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా పాలిసెట్ సమన్వ యకర్త కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. పాలిసెట్ పరీక్ష రాసే విద్యార్థులు ఆయా పరీక్షాకేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యమై నా పరీక్షా కేంద్రంలో అనుమతిలేదని తెలిపారు. పరీక్షకు వచ్చే సమయంలో తప్పనిసరిగా హాల్ టికెట్‌తోపాటు హెచ్ బీ బ్లాక్ పెన్సిల్, బ్లూ బ్లాక్ ఏదైనా ఒక పెన్ను తమవెంట తీసుకురావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 9పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో 8పరీక్ష కేంద్రాలు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయగా మరో పరీక్ష కేంద్రాన్ని బిజినపల్లి మండలం పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పాలి సెట్ పరీక్షకు 3142మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా అందులో 1554 మంది అమ్మాయిలు, 1588 మంది అబ్బాయిలు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆన్లైన్లో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్న వెంటనే పరీక్షా కేంద్రాన్ని సరిచూసుకోవాలని తెలిపారు. వివరాలకు హెల్ప్‌లైన్ నెంబ ర్ 7780340678 నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. మంగళవారం నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీఎస్ అబ్జర్వర్లతో సమావేశం నిర్వహించినట్లు పాలిసెట్ కో-ఆర్డినేటర్ కమర్ షాజహాన్ సుల్తాన తెలిపారు. పరీక్ష సమయంలో పాటించాల్సిన అంశాలను గురించి తెలియజేశారు. పాలిసెట్ పరీక్షను విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో రాసేందుకు అన్నిరకాల ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. స్పెషల్ అబ్జర్వర్ ఎస్ జగదీ శ్‌కుమార్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జిల్లా కో-ఆర్డినేటర్ వర్కాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనాల పరిశీలన



నవతెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నూతన భవనానికి త్వరలో ప్రారంభోత్సవం ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఎంపీ రాములుతో కలిసి జిల్లాలో కొత్తగా నిర్మించిన ఐడీవోసీ, ఎస్పీ కార్యాలయ భవనాలను పరిశీలించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయ భవనం, ఎస్పీ కార్యాలయంలో చాలా చక్కగా నిర్మితమైందని సంతృప్తి వ్యక్తం చేశారు. స్టేట్ ఛాంబర్, కలెక్టర్ ఛాంబర్‌లను పరిశీలించారు. విద్యుత్, ఫర్నిచర్, పరిసర శుభ్రత అన్ని పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని పూర్తనందున రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి త్వరలో ప్రారంభోత్సవానికి ముహూర్తం తేదీ ఖరారు చేస్తామని తెలియజేశారు. చిన్న చిన్న పనులు ఏమైనా ఉంటే పూర్తిచేసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రితోపాటు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఎంపీ రాములు, ఎస్పీ కే. మనోహర్, అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్అండ్‌బీ కార్యనిర్వాహక ఇంజనీరు భాస్కర్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

సాధికారత దిశగా మహిళలు ముందుకెళ్లాలి

- ఎంపీపీ కొమ్ము మధు



నవతెలంగాణ - తెలకపల్లి

మహిళలు సాధికారత దిశగా ముందుకుసాగాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం తయారీ సంస్థల క్రమబద్ధీకరణ కింద తెలకపల్లిలోపసుపు తయారీ మిషన్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధికోసం వివిధ రకాల సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారన్నారు. మహిళా సంఘం సభ్యులు ఎత్తపు కాశమ్మ, పార్వతిదేవి రెండు లక్షల రూపాయలు రుణం తీసుకొని మిషన్లను కొనుగోలుచేసి వారి జీవనోపా ధికోసం పసుపు తయారీ మిషన్లను ఏర్పాటు చేసుకున్నారని ప్రతి మహిళ ఆర్థికం గా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం 35 శాతం సబ్సిడీతో బ్యాంక్ రుణాన్ని మం జూరు చేస్తున్నారన్నారు. ఎక్కువమంది మహిళలు రుణసౌకర్యాన్ని తీసుకొని అభి వృద్ధి చెందాలని సూచించారు. అదేవిధంగా డీపీఎం యూనిట్లు అభివృద్ధి చేసు కోవాలని రుణం పొందిన వారు నెలనెలా వాయిదాలు చెల్లించాలని కోరారు. ఏపీజీ వీబీ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ శరవన్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ నరేష్, సుధాకర్, ఎంపీటీసీలు రమేష్, విజయలక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఏపీఎంలు బి. నిరంజన్, సంతోష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ- కోడేరు

అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని మంగళవారం తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌యూనియన్ (సీఐ టీయూ) మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ ధర్నాకు తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ.. మండలంలో అంగన్వాడీ టీచర్లు బీఎల్‌వో డ్యూటీకి సంబం ధించి 2018 సంవత్సరం నుంచి డబ్బులు ఇవ్వలేదని ఐసీడీఎస్ సమావేశాలకు కొల్లాపూర్‌కు వెళ్లిన సందర్భంగా టీఏ, డీఏలు సైతం ఇవ్వడం లేదని, అదేవిధంగా 2017 సంవత్సరం నుంచి కేంద్ర ప్రభు త్వం పెంచిన వేతనం బకాయిలు, చెల్లిం చాలని మండలంలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్‌పై అధికారుల ఒత్తిడి ఆపివే యాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వరలక్ష్మి, మండల కార్యదర్శి వి పద్మ, నాయకులు డి లక్ష్మి, పారిజాత, డి స్వాతి, కృష్ణవేణి, అరుంధతి, దర్గీ భాయ్, మరియమ్మ నాగమణి, ఏ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వాలి : జెడ్పీ చైర్‌పర్సన్



నారాయణపేట టౌన్ : గిరి వికాసం కింద వచ్చిన 136 మొత్తం దరఖాస్తులలో మంజూరైన విద్యుత్ కనెక్షన్లు వెంటనే ఇవ్వాలని జెడ్పీ చైర్‌పర్సన్ కే. వనజఆంజనేయులుగౌడ్ అన్నారు. మంగళవారం ఒకటవ స్థాయి సంఘం (ప్రణాళిక, ఆర్థిక), ఏడవ (నిర్మాణ పనులు) స్థాయి సంఘం సమావేశాలు జెడ్పీచైర్‌పర్సన్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ వి ద్యుత్ శాఖకు సంబంధించిన వ్యవసాయబావుల విద్యుత్ కనెక్షన్లు ఈ నెలా ఖరు వరకు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్టీ విద్యుత్ వినియోగదారులు 101 యూనిట్ల సబ్సిడీ గురించి విస్తృత ప్రచారం చేసి లబ్దిదారులకు మన ప్రభుత్వం తరపున సబ్సిడీ అందించాలని,అందుకు విద్యుత్ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని డీఈని ఆదేశించారు. నాయీ బ్రాహ్మణులకు 335 దరఖాస్తులలో 309 విద్యుత్ కనెక్షన్లు ఇవ్వగా మిగిలిన 25 కనెక్షన్లు మే నెల వరకు ఇవ్వాలని అన్నారు. రజకులకు 99 దరఖాస్తులలో 873 మిగిలిన కనెక్షన్లు 126 విద్యుత్ కనెక్షన్లు వెంటనే ఇవ్వాలన్నారు. మిషన్ భగీరథ లో భాగంగా అన్ని గ్రామాలకు నీటి సరఫరా చేయాలని పేర్కొన్నారు. ధన్వాడ, మరికల్‌లో నిర్మాణంలో ఉన్న ట్యాంకులను పూర్తి చేయాలని ఆదేశించారు. జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎంఏ వహీద్ మాట్లాడుతూ తెల్లగుట్ట తండాలో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదన్నారు. గ్రామాల్లోని పంచాయతీ రోడ్లు , లింక్ రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని సరిచేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ ప్రకాశ్‌రెడ్డి , జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు జ్యోతి పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్



నారాయణపేటటౌన్ : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణపేట మండలంలోని బైరంకొండ, జలాల్పూర్ గ్రామాల్లో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి కూలీ లకు టెంట్లు, పారా, గంప తదితర పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎండ వేడి నుండి ఉపశమనం కోసం టెంట్లు, మెడికల్ కిట్లు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్ కన్నా ఈసారి 20 శాతం నిధులు తగ్గించిందన్నారు. క్రమంగా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరుగుతుందని పేర్కొన్నారు. కూలీలు ఐక్యంగా పోరాడి చట్టాన్ని రక్షించుకోవాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వాలని డిమా ండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు నారాయణరెడ్డి, భీంశప్ప, కూలీలు చంద్రప్ప, మాలమ్మ, స్వాతి ,లక్ష్మీ, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ,స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ

ధన్వాడ : గత 15 రోజులుగా బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడలో జరుగుతున్న పాలిటెక్నిక్, స్పోకెన్ ఇంగ్లీష్ , ఆరో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి బేసిక్ సామర్థ్యంపై అవగాహన వంటి విద్యా కార్యక్రమాలను మంగళవారంనాటితో ముగిసినట్లు పాఠశాల జీహెచ్ఎం శెట్టి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి డీఈఓ కార్యాలయం నుంచి విద్యాసాగర్, ఏఎంఓ, నాగార్జున రెడ్డి సెక్టరల్ ఆఫీసర్ వచ్చి కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గోవర్ధన్‌గౌడ్, సుంకు ఉమేష్ కుమార్, మాధవి పాల్గొని విద్యార్థులు,ఉపాధ్యాయులను అభినం దించారు. పాలిటెక్నిక్ కు సంబంధించిన ప్రీటెస్టును ఏప్రిల్ 25న నిర్వహిస్తే దాదాపు 60 మంది జిల్లా వ్యాప్తంగా పాల్గొన్నట్లు తెలిపారు.ఏప్రిల్ 27 నుంచి కోచింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 80 మంది విద్యార్థులు ఇంగ్లీషులో మెలకువలు నేర్చుకోవడం జరి గింది. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ బుక్ కూడా అంద జేశారు. 9వ తంగతి నుంచి పదో తరగతికు ప్రమోట్ అయిన విద్యార్థులకు సైన్స్ గణిత ములకు సంబంధించిన బేసిక్స్ ను అందజేశారు.స్థానిక యువతీ, యువ కులను విద్యావలంటీర్లుగా తీసుకొని వీరికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలి పారు. వీరిలో కే నవీన్, అర్చన, అరుణ విద్యార్థులకు 15 రోజులుగా తమ సమయం కేటాయించి విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఎంపీటీసీలు గోవర్ధన్, ఉమేష్‌లు మాట్లాడుతూ తమ గ్రామ ప్రధానోపాధ్యాయులు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు పాలిటెక్నిక్ కోచింగ్ ద్వారా విద్యార్థులు మంచి ర్యాంక్ సాధించాలని పాఠశాలకు ఏదైనా సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామన్నారు.



ముగిసిన సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ స్వామి దేవాలయ ఆవరణలో సీపీఎం కార్యకర్తలకు నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులు మంగళవారంనాటితో ముగిశాయి. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర నాయకులు భూపాల్, రామ్‌రెడ్డిలు మాట్లాడుతూ మతోన్మాదంపై భారతదేశం శాస్త్రీయ ఆలోచన అంశాలపై నారాయణపేట జిల్లా సీపీఎం కార్యకర్తలకు సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మతోన్మాదంతో దేశం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ విధానాలు పాసిజం వైపు అడుగులు పడుతున్నాయని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనను వ్యతిరేకించాలన్నారు. శిక్షణ తరగతుల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామ రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బలరాం, అంజిలయ్య గౌడ్ మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు జోషి, శివకుమార్, కాశప్ప , అశోక్ , రామకృష్ణ , హనుమంతు, మోహన్ , వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో విత్తనాలు అందించాలి

• వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

ధరూర్ : జిల్లాలో ముందస్తు ప్రణాళికతో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేవిధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర వ్యవ సాయ, సహకార, మార్కెటింగ్ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పోలీస్ శాఖ ఉన్నత అధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై వ్యవసాయ అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీసీలో కలెక్టరేట్ సమావేశపు హాల్ నుంచి కలెక్టర్ , ఎస్పీ సృజన పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ గడిచిన 9 ఏళ్లలో వ్యవసాయ రంగానికి దాదాపు రూ.45 లక్షల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించడంతో పాటు పంట దిగుబడి అధికంగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించి పక్క రాష్ట్రాల నుం వచ్చే నాసిరకం విత్తనాలు, ఎరువులపై దృష్టిసారించి పకడ్బందీగా నియంత్రించాలని అన్నారు. దేశంలో ఉన్న విత్తన అవసరాలలో దాదాపు 60శాతం మేరకు తెలంగాణ నుంచి సరఫరా చేస్తున్నామని అన్నారు. దేశానికి విత్తన బాండాగారంగా తెలంగాణ ఆవిర్భవించిందని తెలిపారు. నాసిరకం విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిఘా పెంచాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో 1.50 లక్షల ఎకరాలలో పత్తి , 1 లక్ష వరకు మిర్చి వేయుటకు అంచనాలు ఉన్నాయని పేర్కొన్నారు. రైతు వేదికల్లో టాస్క్ ఫోర్సు సమావేశాలు ఏర్పాటు చేసి నాసిరకం విత్తనాలు అరికట్టడానికి అనుసరించాల్సిన పద్ధతులను రైతులకు వివరించామన్నారు. బార్డర్ ఏరియాలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు మంత్రికి తెలిపారు.మంత్రి సూచనల మేరకు.. వచ్చే వానాకాలం పంటల కింద అవసరాల కోసం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఉన్న టాస్క్ ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్పీ సృజన మాట్లాడుతూ జిల్లాలో బార్డర్ ఏరియాలలో మొత్తం ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, జిల్లాలో 272 షాపులను రైడ్ చేశామని 48 మందిని బైండోవర్ చేశామని, జిల్లా , మండల స్థాయిలో టాస్క్‌ఫోర్సు సమావేశాలు



ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు, టాస్క్ ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో రైతుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ నాసిరకం విత్తనాలపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డీ ఎస్ పీ రంగ స్వామి, అసిస్టెంట్ డైరెక్టర్‌లు సంగీత, సక్రీయానాయక్ , వ్యవసాయవిస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువతుల భవిష్యత్‌కు వాయిస్ ఫర్ గర్ల్స్ : కలెక్టర్





ధరూర్ : యువతులు తమ సామర్థ్యాన్ని గుర్తించి, తమకు మంచి భవిష్యత్‌ను ఏర్పరుచుకునేలా చేయడంలో వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రాం ని నిర్వహించడం జరిగిందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. జోగులాంబ గద్వాలలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యువతులతో ఈ నెల 8 నుంచి 16 వరకు నిర్వహించిన 'ఊర్జా' శిబిర ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ శిబిరాలను నిర్వహించడం ద్వారా, వాయిస్ద్వారా యువతులకు శిక్షణ ఇస్తుందని, వారికి సాధికారత, జీవన నైపుణ్యాలు , విమర్శనాత్మక జ్ఞానం, సరైన సాధనాలను అందిస్తుందని అన్నారు. యువతులు వివిధ పాఠశాలల్లోని కౌమార బాలికల కోసం నాలుగు రోజుల పాటు నిర్వహించే ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌తో 8 రోజుల శిబిరం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. తద్వారా వారి జ్ఞానాన్ని అవసరమైన వారికి కూడా వ్యాప్తి చేస్తుందని తెలిపారు. యువతులను సంప్రదించి, వారికి మంచి భవిష్యత్‌ను కల్పించే ప్రయత్నంలో, హైదరాబాద్‌కు చెందిన ఎన్ జీఓ వాయిస్ ఫర్ గర్ల్స్ మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో భాగస్వామ్యమై తమ ప్రాజెక్ట్ ద్వారా 8 రోజుల రెసిడెన్షియల్ క్యాంపును నిర్వహించినట్లు తెలిపారు. వాయిస్ ఫర్ గర్ల్స్ కౌమారదశలో ఉన్న బాలికలు, అబ్బాయిలు, యువతులతో కలిసి పనిచేసే సంస్థ ప్రస్తుతం యువతులు తమ సామర్థ్యాన్ని గుర్తించి, వారికి అవసరమైన జ్ఞానం , నైపుణ్యాలను అందించేందుకు రూపొందించిన 'ప్రాజెక్ట్ ఊర్జా'ను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా 100 మంది యువతులు తమను తాము అర్థం చేసుకునేందుకు, విభిన్న కార్యకలాపాల ద్వారా తమకు మంచి భవిష్యత్‌ను సృష్టించుకునేలా చేస్తుందని అన్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న 61 మంది యువతులకు కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ పల్లవి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు , సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ భాగ్యశ్రీ, ట్రైనర్స్ సుచిత్ర ,అనూష, ట్వింకల్ , హన్సిక తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వస్తువులు కల్పించాలి : కలెక్టర్

ఊట్కూర్ : ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు డ్యూటీ డాక్టర్‌తో కలిసి ఆసుపత్రిని సందర్శించారు. పరిసరాలను పరిశీలించి ప్రహరీ నిర్మించుకోవాలన్నారు. ఎమర్జెన్సీవార్డులో కర్టన్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మెడికల్ గదిని పరిశీలించి పరిశుభ్రత పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల కు గర్భిణులు, బాలింతలకు రక్త పరీక్ష నిర్వహిం చాలన్నారు. ఆస్పత్రిలో రికార్డులను పరిచరించారు. అంతకుముందు మన ఊరు మన బడి పనులు, వరిధాన్యం కొనుకోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జి ల్లా పౌర సరఫరా అధికారి మేనేజర్ హాథిరామ్ , శ్రీనివాస్, జిల్లా వైద్య శాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ డాక్టర్ వరి కొనుగోలు కేంద్రం సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూపై ర్యాలీ



ఊట్కూర్ : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తల "డెంగ్యూ" పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ,ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆరోగ్య పర్యవేక్షకులు మణిమాల, ఆరోగ్య కార్యకర్తలు మహేశ్వరి, కవిత ,ఆశా కార్యకర్తలు, స్టాఫ్ నర్స్, ఫార్మసిస్టు, వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నర్వ తాహసీల్దార్‌గా ఎన్‌బీ రాజాగణేష్



నర్వ : నారాయణ పేట జిల్లా నర్వ మండల నూతన తాహసీల్దారుగా ఎంబీ రాజాగణేష్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై నర్వకు వచ్చినట్లు పేర్కొన్నారు. నర్వ లో విధులు నిర్వహిస్తున్న దయాకర్‌రెడ్డి కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాహసీల్దార్ మాట్లా డుతూ ఎవరి పనులకు వారే వచ్చి పనులు చేసుకోవాలన్నారు. దళా రులను ఆశ్రయించవద్దన్నారు.ఎప్పటి పనులను అప్పుడే పరిష్కరించే విధంగా చూడాలన్నారు. బీఎల్‌ఓలు ఓటరు నమోదు ప్రక్రియ, మార్పులు చేర్పులు తదితర పనులను వేగవంతం చేయాలన్నారు.

కూలీలకు డబ్బులు చెల్లించాలి



ధన్వాడ : సీపీఐ జాతీయ పార్టీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా ధన్వాడ మండలంలోని రామకృష్ణాయపల్లి గ్రామంలో మంగళవారం సీపీఐ పాదయాత్ర నిర్వహించారు. రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు కనీస వేతనాలు లేక చేసిన పనులకు డబ్బులు ఇవ్వలేక ఇబ్బందుల గురవుతున్న కూలీలకు వెంటనే డబ్బులు అందే విధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. ఉపాధి కూలీలకు చట్టంలో ప్రభుత్వపరంగా పనిముట్లు అందక ఇబ్బందులకు గురవుతున్న సంబంధించిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే చేసిన పనులకు కూలి డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధి కూలీల ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కమిటీ సభ్యులు పీ వెంకటేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణయ్య పల్లి గ్రామ ఉపాధి కూలీలు లక్ష్మి , సుజాత , రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ సెంటర్ నుంచి పొలాలకు వెళ్లే దారిలో రూ.45 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన బ్రిడ్జీ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకీ వైస్ ఎంపీపీ, సర్పంచ్, అధికారులు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆర్ అండ్ ఆర్ సెంటర్ నుంచి పొలాలకు వెళ్లే రైతుల ఇబ్బందులు పడుతున్న విషయమై తన దృష్టికి తీసుకువస్తే వెంటనే సీఎం కేసీఆర్ సహకారంతో రూ.45లక్షలతో బ్రిడ్జీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్, అధికారులు బ్రిడ్జీ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులో తీసుకురావాలన్నారు. బ్రిడ్జీ నిర్మాణం పనులు జరిగేటప్పుడు ప్రజలు అధికారులకు సహకరించాలని సూచించారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా దరెన్న చాకలికు చికిత్స నిమిత్తం రూ.44, 000లు, అలీ కు రూ.11,500లు, ఖాజా హుస్సేన్ రూ.6000ల చెక్కు అందజేశారు. అనంతరం ధరూర్ మండలంలోని ర్యాలంపాడు గ్రామంలో ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప , జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, ఎంపీపీ నజూమున్నీసా బేగం, జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ కర్రెమ్మ, మండలం పార్టీ అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య , బీఆర్ఎస్ నాయకులు వెంకట్రాంరెడ్డి, సర్వారెడ్డి, భీమ్ రెడ్డి,హనుమంతు రెడ్డి, శ్రీరాములు, భీమ్ రెడ్డి, మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, అధికారులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా.. ఆటల పోటీలు

ఉండవెల్లి : సీఎం కప్ కోసం గ్రామీణ యువతలో ఉల్లాసంగా.. ఉత్సాహంగాపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు బహుమతులను ప్రదానం చేశారు. మానవపాడులోని ఉన్నత పాఠశాలలో మంగళవారం కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఆసక్తి కలిగిన యువతీ యువకుల పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. ముందుగా మానవపాడు సర్పంచ్ హైమావతమ్మ ఆధ్వర్యంలో పోటీటు ప్రారం భించారు. ఈ కార్యక్ర మం లో ఎంపీడీవో రమణారావు, వ్యాయామ ఉపా ధ్యాయుడు శ్రీనివాసులు, విద్యా శాఖ అధికారి శివప్రసా ద్, పంచాయతీ కార్య దర్శులు, ప్రజాప్రతినిధులు, యువ కులు పాల్గొన్నారు. ఉండవెల్లి మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో సీఎం కప్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ధ్రువపత్రాలు, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎంపీడీవో అంజిరెడ్డి , పద్మావతమ్మ, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, గ్రామీణ యువతీ, యువకులు , పీఈటీ భరత్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

గట్టు : గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో తలపెట్టిన సీ ఎం కప్-2023 క్రీడా పోటీలు మండల కేంద్రంలో అట్టహాసంగా ఎంపీపీ విజయ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువతలోని ప్రతిభను వెలికితీస్తూ జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే సీఎం కప్ లక్ష్యమన్నారు.విద్యార్థులు, యువతీ,యువకుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యతో పాటు క్రీడలపైనా దృష్టి సారించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాసు శ్యామల, ఎంపీడీవో చెన్నయ్య , ఎంఈఓ కొండారెడ్డి, ఎస్ఐ పవన్ కుమార్ , ఎంపీఓ మహేష్, సర్పంచ్ ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

ఊట్కూర్ : క్రీడల్లో రాణించి దేశ ప్రతిష్టకు పేరు తీసుకుని రావాలని ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం సీఎం కప్ క్రీడలను ఆమె ప్రారంభించి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాళప్ప, ఎంఈఓ వెంకటయ్య , స్థానిక ఉపసర్పంచ్ ఇబాదుల్ రహిమాన్, పీడీ నరసింహులు , పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి , కార్యదర్శి సుమలత , కో రం మహేష్ , పీ టీలు రత్తయ్య శ్రీధర్, వెంకటేష్, లక్ష్మణ్, క్రీడాకారులు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా రంగానికి పెద్దపీట

ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ - 2023 క్రీడలను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారులను ఎమ్మెల్యే, చైర్మన్ పరిచయం చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడా కారులను ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్‌లో గ్రామీణ ప్రాంతాల్లో మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలలో ధరూర్ మండలానికి చెందిన క్రీడాకారులు సెలెక్ట్ కావాలి అని ఆకాంక్షించారు. సీఎం కప్ రాష్ట్రస్థాయిలో గద్వాల నియోజకవర్గనికి చెందిన క్రీడాకారులు మొదటి స్థానంలో విజేతలుగా నిలిచి పేరు, ప్రతిష్టలను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ నజూమున్నీసా బేగం, జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ దౌలన్న, మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, మండల రైతు సంఘం అధ్యక్షుడు ఈశ్వరయ్య బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు రెడ్డి, జాకీర్, శ్రీరాములు, మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, రాష్ట్ర వ్యాయామ గౌరవ అధ్యక్షులు బీఎస్ ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మల్దకల్ : మండలంలో సీఎం కప్ 2023 ఆటల పోటీలు మంగళవారం కొనసాగాయి. సెమి ఫైనల్ పోటీలు నిర్వహించారు. వాలీబాల్‌లో మల్దకల్ ఏ మల్దకల్ బి ఫైనల్ కు చేరుకున్నాయి. ఈ ఫైనల్ లో మల్దకల్ ఏ టీం విన్నర్‌గా నిలిచింది. మల్దకల్ టీం బీ రన్నర్‌గా నిలిచారు. కబడ్డీ ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌లో బిజ్జారం, మల్దకల్ టీంలు పోటీ పడ్డాయి. ఈ పోటీలో బిజ్జావరం మొదటి బహుమతి , మల్దకల్ టీం రెండో బహుమతిని కైవసం చేసుకున్నారు. ఖో ఖో బాలురు ఎల్కూరు మలకల్ టీంలు పోటీ పడగా ఎలుకూరు టీం మొదటి బహుమతి మల్దకల్ టీంకు రెండో బహుమతి దక్కించుకుంది. స్త్రీల విభాగంలో ఎల్కూరు మల్దకల్ వారు ఫైనల్‌లో ఆడి ఎల్కూరు జట్టు మొదటి బహుమతి మల్తకల్ రెండో స్థానంలో నిలిచారు. బుధవారం మూడో రోజు అత్తిలిటిక్స్ 100 మీటర్స్ , లాంగ్ జంప్ , జవలిన్ త్రో పోటీలు పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో ఫుట్బాల్ గ్రౌండ్‌లో ఉదయం 8గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు పోటీల్లో పాల్గొనాల్సిందిగా కోరారు.

ధన్వాడ : గ్రామీణ క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ధన్వాడలో నిర్వహించిన సీఎం టోర్నమెంట్ పోటీల్లో విజేతగా నిలిచిన పాతపల్లి కబడ్డీ జట్టుకు మెడల్స్, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ సర్పంచ్ చిట్టెం అమరేందర్‌రెడ్డి, ఎంపీడీవో,సర్పంచులు పాల్గొన్నారు.





'క్విజ్ పోటీల్లో పాల్గొనాలి'



నర్వ : హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ శక్తిని మేలుకొలుపు దిశగా ఏర్పాటు అంశంపై రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీ పరీక్ష ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పోటీలలో 16 నుంచి 35 సంవత్సరాల్లోపున్న ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు టీవీఎస్ చెన్నయ్య, జిల్లా నాయకులు డీ కృష్ణారెడ్డి సూచించారు. ఈ క్విజ్ పోటీలపై అవగాహన పెంచేందుకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు.. మంగళవారం జిల్లా నాయకులు డీ. కృష్ణారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 1వ తేదీ వరకు 7661899 899 ఫోన్ కు ఫోన్ చేస్తూ రిజిస్ట్రేషన్ తో కూడిన వెబ్ లింక్ తో కూడిన మెసేజ్ పొందడానికి ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. మొదటి మూడు బహుమతులు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ల్యాబ్ టాప్,స్మార్ట్ ఫోన్,ట్యాబ్ లేట్ ,ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇవేకాక 40కి పైగా విలువైన వస్తువులు గెలుపొందిన యువతీ,యువకులకు నియోజకవర్గం వారీగా అందించనున్నట్లు పేర్కొ న్నారు. ఈ ఆన్లైన్ కాంపిటీషన్లో యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొ నాలని కోరారు. ఈ సందర్భంగా హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పోస్టర్‌ను కాంగ్రెస్ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డిగారు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శరణప్ప, పాతర్ చేడ్ మహేష్, ప్రచార కార్యదర్శి బీసం రవికుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎంపీటీసీ నీరజ్ , లక్కిడి దొడ్డి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడె పెద్ద మల్లేష్, పాతర్చేడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు లందకాడిమన్యం, నర్వ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ, లక్కిడిదొడ్డి ఆంజనేయులు పాల్గొన్నారు.